


RNI.NO.APTEL/2023/87681

# పబ్లిక్ రూల్

తెలుగు వార్తా దినపత్రిక



అనకాపల్లి సంపుటి 02 సంచిక 292 19 మార్చి 2025 వెల -1 పేజీలు -8



## పవన్‌ను సమయం కోరిన బొత్స..

# ఎందుకంటే

అమరావతి, (మార్చి 18) : అసెంబ్లీ సమావేశాల్లో అప్పుడప్పుడు ఆసక్తికర సంఘటనలు జరగడం కామన్. అధికార, విపక్ష నేతల మధ్య సరదా సంభాషణలు, సీరియస్ డిస్కషన్‌లు జరుగుతుంటాయి. సభలో ఒకరిపై ఒకరు మాటల యుద్దాలు చేసుకునే నేతలు.. అసెంబ్లీ ప్రాంగణాల్లో మాత్రం వారి మధ్య చమత్కారాలు, సరదా మాటలు దొర్లుతుంటాయి. అప్పుడప్పుడు పలు సమస్యలపై కూడా డిస్కషన్ చేస్తుంటారు కూడా. ఇప్పుడు ఏపీ అసెంబ్లీలోనూ ఇలాంటి సీనే జరిగింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మాజీ మంత్రి

మిగతా 2లో...

## ప్రధాని మోదీకి

# రాహుల్ మద్దతు..

## కండిషన్లు అప్లై



న్యూఢిల్లీ, (మార్చి 18) : మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ స్పందించారు కానీ.. తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం లోక్ సభలో వెలుపల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళ విజయవంతం కావడంపై ఉత్తర ప్రదేశ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని... వారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని

మిగతా 2లో...



## ఈ నెలాఖరు నాటికి వాట్సాప్ ఈ-గవర్నెన్స్‌లో

# 300 రకాల సేవలు

- గతంలో చంద్రబాబు పౌరసేవలను ఈ-సేవగా మార్చారన్న లోకేశ్
- యువగళం పాదయాత్రతో ప్రజాసమస్యలు పూర్తిగా అర్థం చేసుకున్నానని వెల్లడి
- అందుకే వాట్సాప్ ఈ-గవర్నెన్స్ తీసుకువచ్చామని వివరణ

మిగతా 2లో...

# బుడమేరు సమస్యపై

## మంత్రి నిమ్మల సమాధానం ఇదీ..



అమరావతి, (మార్చి 18) : ఏపీ అసెంబ్లీ సమావేశాలు 13వ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు (మంగళవారం) సభ మొదలవ గానే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇస్తున్నారు. అలాగే బుడమేరు వాగుకు సంబంధించి అసెంబ్లీలో సభ్యులు ప్రశ్నించారు. బుడమేరు సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారని సభ్యులు సుజనా చౌదరి, వసంత కృష్ణ ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు అడిగారు. ఇదే పరిస్థితి కొనసాగితే

మిగతా 2లో...

## పెనుగంచిప్రోలు

## ఘటనపై హోంమంత్రి

# సీరియస్



ఎన్టీఆర్ జిల్లా, (మార్చి 18) : పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో జరిగిన గొడవపై హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలు పోలీసులపై రెచ్చిపోయి రాళ్లతో దాడిచేయడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ పాకెట్లు, బాటిళ్లు, రాళ్లు విసిరిన ఘటనలో పోలీసులకు, భక్తులకు గాయాలయ్యాయి. ఈ దాడి ఘటనకు కారణమైన వారందరిపై కేసులు నమోదు చేయాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు హోంమంత్రి ఆదేశించారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లుకు తీవ్రగాయాలవడంపై అతని పరిస్థితిపై ఆరా తీశారు. నందిగామ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించేలా చూడాలని ఆమె ఆదేశించారు. అదుపు చేసి రక్షించాలనుకున్న పోలీసులని చూడకుండా దాడికి దిగితే సహించబోమని హోంమంత్రి అనిత తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

పూర్తి వివరాలు..

మిగతా 2లో...

## మరోసారి విజయసాయి రెడ్డికి

# సీఐడీ నోటీసులు



అమరావతి, (మార్చి 18) : మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి మంగళగిరి సీఐడీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 25వ తేదీన విజయసాయి రెడ్డి మళ్లీ విచారణకు రావాలని నోటీసులో తెలిపారు. కాకినాడ సీ పోర్ట్, సెజ్ వ్యవహారంలో గత బుధవారం విచారణకు సీఐడీ అధికారులు పిలిచిన విషయం తెలిసిందే. విజయవాడ సీఐడీ కార్యాలయంలో 5 గంటల పాటు విజయసాయి రెడ్డిని విచారణ చేశారు. అవసరమైతే మళ్లీ రావాలని సీఐడీ అధికారులు చెప్పారు. ఆ మేరకు విజయసాయి రెడ్డికి సీఐడీ అధికారులు మళ్లీ నోటీస్‌లు జారీ చేశారు. కాగా..కాకినాడ సీపోర్టు ప్రైవేటు లిమిటెడ్ అధిపతి కేవీ రావు నుంచి అక్రమంగా వాటాలను బదిలీ చేసుకున్నారన్న ఆరోపణలపై విజయసాయిరెడ్డిని గతంలో మంగళగిరి సీఐడీ పోలీసులు ప్రశ్నించారు. వాటాలు

మిగతా 2లో...




- అమరావతి పున:ప్రారంభం.. ప్రధానికి ఆహ్వానం

అమరావతి, మార్చి 18: అసెంబ్లీలోని ఛాంబర్‌లో మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు (మంగళవారం) సమావేశమయ్యారు. రాజధాని పనుల పున:ప్రారంభంపై ప్రధాని నరేంద్ర మోదీ ముందు ఉంచాల్సిన ప్రతిపాదనలపై చర్చిస్తున్నారు. అలాగే ప్రధాని అనుకూల సమయం, అందుబాటులో ఉన్న ముహూర్త సమయాలు తదితర అంశాలపై సీఎం సమావేశమయ్యారు. ప్రధాని కార్యక్రమం కోసం స్థలం ఎంపిక ఇతర అంశాలపైనా సీఎం చర్చిస్తున్నారు. నవనగరాల్లో ఇంకా పనులు ప్రారంభించాల్సినవి ఏంటి, వాటిల్లో ప్రధానితో ఏవి శంకుస్థాపన చేయించాలి అనే అంశాలపై సీఎం నివేదిక తయారు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. నేడు, రేపటి ఢిల్లీ పర్యటనలో మోదీని కలిసి రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని చంద్రబాబు ఆహ్వానించనున్నారు.

కాగా.. ఇప్పటికే రూ.22 కోట్లకు పైగా అమరావతిలో పనులు చేసేందుకు నిన్న (సోమవారం) కేబినెట్ కూడా ఆమోద ముద్ర వేసింది. అదే విధంగా ప్రధాని చేతుల మీదుగానే అమరావతి పనులు పున:ప్రారంభిస్తామని ఇప్పటికే ఓ కార్యక్రమంలో సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా

మిగతా 2లో...



## కుంభమేళా విజయవంతం..

# సమిష్టి కృషికి నిదర్శనం

మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో కుంభమేళా గురించి ప్రస్తావించారు. కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షించిందని అన్నారు. ప్రయాగరాజ్‌లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసలైన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. "కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు. ఆ కర్మయోగులందరికీ నా ధన్యవాదాలు" అని అన్నారు.

భిన్నత్వంలో ఏకత్వానికి ఆలవాలమైన భారత సంస్కృతి కుంభమేళాలో ఆవిష్కృతమైందని ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న యుద్ధాల కారణంగా దేశాల మధ్య ఎడం పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశం.. భిన్నత్వంలో ఏకత్వమే తన ప్రత్యేకత అని కుంభమేళాతో గొప్పగా చాటుకుందని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో

మిగతా 2లో...

# ఉపాధి కూలీలకు బిల్లులు వెంటనే చెల్లించాలి

## సిపిఎం నాయకులు డిమాండ్..



మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు బిల్లులు చెల్లించక పోతే ఏమి తిని పనిచేయాలి అంటు ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం మండలంలోని ఎం.కెవల్లపురం ఘాటి రోడ్డు కాలువ పనిలో పనిచేస్తున్న కూలీలు గమాలాలు పట్టుకోని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రెండు నెలల నుండి బిల్లులు చెల్లించక పోవడం పై అగ్రహం వ్యక్తం చేసారు.సమ్మర్ అల వెన్ను ఫెసిప్పులు పెండింగ్ భకాయిలు చెల్లింపులు చేయాలని వ్వవసాయకార్మిక సంఘం జిల్లా ఉప అధ్యక్షులు ఇరట నరసింహమూర్తి. కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు చెల్లింపులు సమ్మర్ అల వెన్నులు,ఫెసిప్పులు ఇవ్వక పోవడంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వ్యవసాయ కార్మిక పనులు లేక ఉపాధి పనులు లేక ప్రతి రోజు వేలాది మంది ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వందలాది మంది సుదీర ప్రాంతాలకు నెలలు తర బడి వలసలు పోతున్నారని తెలిపారు.వెంటనే కూలీల బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకర దేవి, కోట్ని లక్ష్మి,కోట్ని సత్యవతి, గొల్లవిల్లి కోటమ్మ, కోమరి సూరిబాబు అదిక సంఖ్యలో కూలీలు పాల్గోన్నారు.




# అనధికారిక మోటార్లపై ఉక్కు పాదం...



మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
మండలంలోని పోతనపూడి అగ్రహారం గ్రామంలో పంచాయతీ తాగునీటి పథకం ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు పూర్తిస్థాయిలో శివారు గ్రామాలకి అందడం లేదని గ్రామస్తులు ఫిర్యాదు మేరకు మంగళవారం ఎంపీడీవో కొంకి అప్పారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లేశ్వరి పర్యటించారు. ఈ మేరకు సుమారుగా 20 కుటుంబాలకు చెందిన వారు అనాధికారికంగా మోటార్లను ఏర్పాటు చేసుకొని మేడపై ఉన్న ట్యాంకర్లకు నీటిని సరఫరా చేస్తున్నారని పరిశీలన తేలడంతో వారిపై ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగతిన మోటార్లను తొలగించకపోతే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం వీరవిల్లి అగ్రహారంలో జరుగుతున్న స్పందన ఫిర్యాదులపై సర్వే చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ సర్వేలో సమస్యలు పరిష్కారం అయిన వారితో వేలిముద్రలు తీసుకొని పరిష్కారం కానీ వాళ్ళ దగ్గర సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరుకొండ భవాని సాంబమూర్తి, పడాల దేముడు, బంటు సోమునాయుడు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మోదకొండమ్మ తల్లి తీర్థ మహొూత్సవం





మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
మండలంలోని వీరవిల్లి అగ్రహారం గ్రామంలో వెలసియున్న మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహొూత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు మొక్కుబడులు భక్తులు చెల్లించుకున్నారు. సాయంత్రం జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ పెద్దలు జండా ఊపి ప్రారంభించారు. పోటీలలో సుమారుగా 12 ఎడ్లబండ్ల పైగా పాల్గొన్నారు. పరుగుల పోటీలు జోరుగా హుసారుగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆసక్తికరంగా పోటీలను తిలకించారు. రాత్రికి గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. రాత్రికి పలు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో సాలాపు ముత్యాల నాయుడు మాజీ ఉప సర్పంచ్,తలారి రామన్న దొర,బొంగరాల కొండదొర,పిన్న పల్లి కొండారావు,సర్పంచ్ వెలగాడ ఈశ్వరరావు కామలక్ష్మి, వైస్ ఎంపిపి కొత్తపల్లి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ సయ్యపురెడ్డి గణ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేజేపురం పీహెచ్ సీని సందర్శించిన ఎంపీపీ రాజారామ్

మాడుగుల ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)



మండలంలోని కేజ్ పురం పిహెచ్ సీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మంగళవారం ఎంపీపీ తాళ్లపరెడ్డి వెంకటరాజారావ్ సందర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్ లీలాపాత్రుడు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మీటింగ్ హాలు సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిషత్ నిధులనుంచి రెండు లక్షల వరకు నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రోగులకు ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారో ఆరా తీశారు. రికార్డులు కూడా పరిశీలించారు.

# ఆరబుపాలెంలో ఏషియన్ పెయింట్ సహకారంతో కృష్ణంరాజు కాలువ పనులు ప్రారంభం



మునగపాక ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
మండలంలోని అరబుపాలెం గ్రామంలో ఎంఎల్ఏ సుందరపు విజయకుమార్ ఆదేశాల మేరకుతో ఏషియన్ పెయింట్ వారు సహకార తో అంబుజా సిమెంట్ పరివేక్షణలో అరబుపాలెం గ్రామంలో కృష్ణంరాజు కాలువ పనులను ప్రారంభించారు.ఈ కాలువ తవ్వకం వల్ల అరబుపాలెం మునగపాక గ్రామాల్లో 100 ఎకరాలు సాగునీరు అందుతుంది.ఈ పనులు చేపట్టేందుకు సహకరించిన ఎంఎల్ఏ సుందరపు విజయకుమార్ కి ఏషియన్ పెయింట్ వారికి అరబుపాలెం జనసేన పార్టీ నాయకులు యల్లపు సంతోష్, కోయిలాడ మోహన్ గంగాధర్లు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమం జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరుశరాం, %ూ జ% సత్యనారాయణ కొయిలాడ గంగాధర్,గ్రామ సర్పంచ్ బోడ్డేడ శ్రీనివాసరావులు,యలక రవి శ్రీను కాకి రమణబాబు పోలరపు దుర్గ వంశీ %ని%.శ్రీను మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న అనకాపల్లి పార్లమెంటు సభ్యులు

## డాక్టర్ సి.ఎం రమేష్.





అనకాపల్లి( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
ఢిల్లీ లో మంగళవారం పార్లమెంటు భవనం లో ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ శ్రీ బాత్రూహరి మహాతబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఫైనాన్స్ కమిటీ మెంబెర్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వియత్నం దేశ ముఖ్య ప్రతినిధులతో కలిసి పలు అంశాల మీద కమిటీ సభ్యులు తో సుదీర్ఘంగా చర్చించారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మ వారి జాతర మహొూత్సవం.



పరవాడ( పబ్లిక్ రూల్ ప్రతినిధి)
మండలం లోని నాయుడుపాలెం పంచాయతీ పరిధి లో మంగళవారం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మతల్లి అమ్మవారి పండగ వైభవంగా జరిగింది , నాయుడుపాలెం చుట్టు ప్రక్కల గ్రామల చెందిన భక్తులు వేకువజాము నుండే ఆలయం వద్దకు భక్తులు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఎక్స్ ఎంపీపీ మసవరపు అప్పలనాయుడు, నాయుడుపాలెం సర్పంచ్ కుంద్రపు వరలక్ష్మి సీతారామయ్య, ఎక్స్ ఎంపీటీసీ కుంద్రపు శ్రీరామ్ మూర్తి తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు,సాయంత్రము ,సాముగరిడీలు,కోలాటాలు,చిడతలు,చిటికెలభజనలు , ప్రజలను ఆకట్టుకున్నాయి.పరిసర ప్రాంతాల ప్రజలతో గ్రామం కిక్కిరిసింది.బారీఎత్తున , సందర్బంగా ఏర్పాటు చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టు కున్నాయి ..ఈ జాతర లో ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసారు .

# దారుణహత్య

## ప్రత్యేక బృందాలు దర్యాప్తు

## అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ వకుల్ జిందాల్

అనకాపల్లి జిల్లా( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
అనకాపల్లి జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ వకుల్ జిందాల్ మరియు అనకాపల్లి







జిల్లా అధికారులతో కశింకోట మండలం, బయ్యవరం బ్రిడ్జ్ వద్ద మహిళా శరీర భాగాలు లభ్యమైన ప్రదేశాన్ని వీక్షించారు అనకాపల్లి పబ్లిక్ రూల్:కశింకోట మండలం, బయ్యవరం బ్రిడ్జి క్రింద గుర్తుతెలియని మహిళా శరీర భాగాలు లభ్యమయ్యాయి. ఈ ఘోరమైన ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి కేసును నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

కశింకోట, (బయ్యవరం) మార్చి18 ప్రాథమిక విచారణలో భాగంగా, గుర్తుతెలియని మహిళను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేసి, ఆమె శరీరా భాగాలయిన, నడుము క్రింద భాగం (రెండు కాళ్లు) మరియు ఒక చెయ్యి వేరు చేసి, దుప్పట్లో చుట్టి పడేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఐపీఎస్ గారు శరీర బాగాలు లభ్యమైన ప్రదేశాన్ని సందర్శించి , ఈ ఘటనను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, జిల్లా అధికారులతో సమీక్షించి, సూచనలు ఇచ్చారు. దీనిలో భాగంగా నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చుట్టుపక్క జిల్లాలకు సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. సీసీటీవీ ఫుటేజీలు, స్థానికుల సమాచారాన్ని విశ్లేషించి, నిందితులను గుర్తించే చర్యలు చేపట్టామన్నారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం, ఈ ఘటనకు సంబంధించి ఏదైనా ఆధారాలు తెలిసినవారి వివరాలు గోప్యంగా ఉ ంచబడుతుందని మరియు ఏ విధమైన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక కశింకోట ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు సెల్ నెంబర్ 94407 96088 లేదా డయల్ 100/112 అధికారులకు తెలియజేయాలన్నారు.
ఈ దారుణమైన సంఘటనపై జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. నిందితులు గుర్తించి త్వరలోనే అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ ఎస్పీ గారు ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీ ని సందర్శించి మహిళ శరీర భాగాలను పరిశీలించి, వైద్యులతో సమీక్ష జరిపారు. జిల్లా ఇన్చార్జి మరియు విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఐపీఎస్ గారితో పాటు అదనపు ఎస్పీలు శ్రీ ఎం.దేవప్రసాద్, శ్రీ ఎల్.మోహన రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, ఇన్స్పెక్టర్లు స్వామి నాయుడు, విజయ్ కుమార్, అశోక్ కుమార్, కోటేశ్వరరావు, పైడుపునాయుడు, అప్పలరాజు మరియు అప్పలనాయుడు తదితర అధికారులు వెంట ఉన్నారు.

# ప్రతి జిల్లాలో క్రీడా స్టేడియం: స్పీకర్ అయ్యన్న

**‘రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయాలి. క్రీడాకారులను ప్రోత్సహించాలి. అందుకు ప్రతి జిల్లాలో స్టేడియంలు నిర్మించడానికి ప్రణాళికలు రూపొందించాం’ అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.**

**ప్రతి జిల్లాలో క్రీడా స్టేడియం: స్పీకర్ అయ్యన్న**

**అట్టహాసంగా ప్రజాప్రతినిధుల క్రీడా పోటీలు**

**ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కబడ్డీలో అచ్చెన్న, వాలీబాల్‌లో అయ్యన్న జట్ల గెలుపు**

విజయవాడ
‘రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయాలి. క్రీడాకారులను ప్రోత్సహించాలి. అందుకు ప్రతి జిల్లాలో స్టేడియంలు నిర్మించడానికి ప్రణాళికలు రూపొందించాం’ అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రజాప్రతినిధు ల క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పోటీలను అయ్య న్న పాత్రుడు ప్రారంభించారు. ‘రాష్ట్రంలో ప్రస్తుతం ఎక్కడా క్రీడలు కనిపించడం లేదు. రాష్ట్రంలో ఎంతోమంది మంచి క్రీడాకారులున్నారు. క్రీడలకు పూర్వవైభవం తీసుకురావడం కోసం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి జిల్లాలో



స్టేడియంలు నిర్మించి క్రీడలకు పూర్వవైభవం తీసుకొస్తాం’ అని స్పీకర్ అన్నారు. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ.. ‘ప్రతి ఒక్కరిలోను క్రీడాస్ఫూర్తి ఉండాలి. ఇలాంటి క్రీడా పోటీల్లో ప్రజాప్రతినిధులు పాల్గొనడం వల్ల నియోజకవర్గాల్లో క్రీడలను ప్రోత్సహించే అవకాశం వస్తుంది’ అన్నారు. ఈ పోటీల్లో సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ గాయపడ్డారు. మంత్రి రాంప్రసాదరెడ్డి, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది. జట్టులో ఉన్న విజయ్‌కుమార్ ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు బంతి కోసం పరిగెత్తుతూ పడిపోయారు. మొత్తం 6 జట్లు క్రికెట్ మ్యాచ్ ఆడాయి. అందులో నాదెండ్ల మనోహర్, పల్లా శ్రీనివాస్, ఎం.రాంప్రసాద్‌రెడ్డి జట్లు గెలిచాయి. మహిళల టగ్ ఆఫ్ వార్ పోటీలో గుమ్మిడి సంధ్యారాణి, వంగలపూడి అనిత జట్లు తలపడగా... గుమ్మిడి జట్టు గెలిచింది. పురుషుల టగ్ ఆఫ్ వార్ పోటీలో మొత్తం నాలుగు జట్లు తలపడ్డాయి. గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రఘురామకృష్ణరాజు జట్లు గెలుపొందాయి. కబడ్డీలో అయ్యన్న, అచ్చెన్న జట్లు పోటీపడగా... అచ్చెన్న జట్టు గెలిచింది. వాలీబాల్‌లో అయ్యన్న జట్టు, త్రోబాల్‌లో భూమా అఖిల ప్రియ జట్టు గెలిచాయి.

# ఆరబుపాలెంలో ఏషియన్ పెయింట్ సహకారంతో కృష్ణంరాజు కాలువ పనులు ప్రారంభం




మునగపాక ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
మండలంలోని అరబుపాలెం గ్రామంలో ఎంఎల్ఏ సుందరపు విజయకుమార్ ఆదేశాల మేరకుతో ఏషియన్ పెయింట్ వారు సహకార తో అంబుజా సిమెంట్ పరివేక్షణలో అరబుపాలెం గ్రామంలో కృష్ణంరాజు కాలువ పనులను ప్రారంభించారు.ఈ కాలువ తవ్వకం వల్ల అరబుపాలెం మునగపాక గ్రామాల్లో 100 ఎకరాలు సాగునీరు అందుతుంది.ఈ పనులు చేపట్టేందుకు సహకరించిన ఎంఎల్ఏ సుందరపు విజయకుమార్ కి ఏషియన్ పెయింట్ వారికి అరబుపాలెం జనసేన పార్టీ నాయకులు యల్లపు సంతోష్, కోయిలాడ మోహన్ గంగాధర్లు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమం జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరుశరాం, %ూ జ% సత్యనారాయణ కొయిలాడ గంగాధర్,గ్రామ సర్పంచ్ బోడ్డేడ శ్రీనివాసరావులు,యలక రవి శ్రీను కాకి రమణబాబు పోలరపు దుర్గ వంశీ %ఎ%.శ్రీను మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

# రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

సీతానగరం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)



మండలంలోని జగ్గునాయుడుపేట సమీపంలో రైలు పట్టాల పక్కన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. జారా?ండ్ రాష్ట్రం వెస్ట్‌సింగారం జిల్లా హట్గామారియా ప్రాంతానికి చెందిన ప్రదానహేమార్బరన్(23) ప్రమాదవశాత్తు గుర్తు తెలియని రె ్కలు నుంచి జారిపడినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు కుటుంబీకులకు సమాచారం అందించినట్లు చెప్పారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ బి.ఈశ్వరరావు కేసు నమోదు చేశారు.

# ‘మన్యం’ అభివృద్ధే లక్ష్యంగా..

**పార్వతీపురం మండలంలో ములగ-తేలునాయుడువలస వరకు పూర్తయిన బీటీ రోడ్డు నిర్మాణం**

**ఉపాధి మెటీరియల్ కాంపోనెంట్ నిధులు మంజూరు**

**రూ. 208 కోట్లతో పనులకు శ్రీకారం**

పార్వతీపురం, ( **పబ్లిక్ రూల్ ప్రతినిధి**)
గత వైసీపీ సర్కారు ప్రభుత్వం ఎంతో హడావుడిగా జిల్లాలను ఏర్పాటు చేసింది. మౌలిక వసతులపై



మాత్రం దృష్టి సారించలేదు. అభివృద్ధి పనులనూ చేపట్టలేదు. కేంద్ర సర్కారు నిధులను సైతం పక్కదారి పట్టించింది. దీంతో పార్వతీపురం మన్యం జిల్లా పేరుకే అన్న చందంగా మారింది. జిల్లావాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం ‘మన్యం’ ప్రగతికి చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ కింద పలు పనులు చేపట్టేందుకు భారీగా నిధులు మంజూరు చేసింది.

ఇదీ పరిస్థితి..

– జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ. 208 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ, బీటీ రహదారులు, కాలువలు, గోశాలలు తదితర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు రూ.174 కోట్లతో చేపట్టిన పనులు దాదాపు పూర్తయ్యాయి. మరో రూ. 34 కోట్లతో ప్రారంభించిన పనులు ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తి కానున్నాయని సంబంధిత అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.

– మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో జోరుగా అభివృద్ధి పనులు సాగుతుండడంతో జిల్లాలో ఎంతోమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. మరోవైపు ఇసుక కూడా ఉచితంగానే లభిస్తుండడంతో పలుచోట్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. దీంతో తాపీమేస్త్రిలు, కూలీలు, కళాసీలు, ఇటుకలు తయారీ చేసేవారికి చేతినిండా పని దొరుకుతోంది. ఇక సిమెంట్, ఐరెన్ దుకాణాలు కూడా కళకళలాడుతున్నాయి